



# సూర్య
నేటి దినపత్రిక

## గుంటూరు పల్నాడు

www.suryaa.com

శనివారం 21 ఫిబ్రవరి 2026 - పేజీలు 8


## పల్నాడులో సిమెంట్ కంపెనీల

- ఫ్యాక్టరీ నిర్మాణాల పేరుతో భూముల కొనుగోలు
- ఏళ్ళు గడిచిన నిర్మాణాలు చేపట్టని కంపెనీలు
- భూములిచ్చిన రైతులు కూలీలుగా మారిన దుస్థితి
- నిర్మాణాలు చేపట్టని భూముల్ని స్వాధీనం చేసుకొని రైతులకివ్వాలి
- ప్రభుత్వానికి ఎమ్మెల్యే యరపతినేని విజ్ఞప్తి

దాచేపల్లి, మేజర్ న్యూస్ : పల్నాడు ప్రాంతంలో సిమెంట్ ఫ్యాక్టరీల నిర్మాణాల పేరుతో బడాబడా కంపెనీలు వేల ఎకరాల భూముల్ని పేద రైతుల వద్ద తీసుకొని ఏళ్లు గడచిన ఫ్యాక్టరీల నిర్మాణాల చేపట్టకపోవడంతో సారవంతమైన భూములు అన్ని బీడు భూములుగా మారిపోయాయి.ఉద్యోగాలు వస్తాయని, భూములకు అధిక ధర వస్తుందని ఆశ పడిన రైతులు కొందరు రైతు కూలీలుగా,సాగు చేసేందుకు భూమి లేక పట్టణాలకు వలస వెళ్ళి వాచ్ మెన్ లుగా, సెక్యూరిటీ గార్డులుగా ఉద్యోగాలు చేస్తూ దుర్భర జీవితాలు గడుపుతున్నారని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అసెంబ్లీ లో ప్రస్తావించారు.ఏళ్ళు గడిచిన ఫ్యాక్టరీలు నిర్మించని కంపెనీ ల నుండి భూముల్ని స్వాధీనం చేసుకోవాలని యరపతినేని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మిగతా 03

# కబంధహస్తాల్లో 6 వేల ఎకరాల భూములు




### మంగళగిరిలో దారుణం

## భర్తను హత్య చేసిన భార్య



**మంగళగిరి మేజర్ న్యూస్:** కట్టుకున్న భర్తను హత్య చేసింది ఓ కసాయి భార్య. ఈ ఘటన మంగళగిరి పట్టణంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. సేకరించిన వివరాల మేరకు... మంగళగిరి పట్టణ పరిధిలోని టీడ్కో గృహ సముదాయంలో దీ16 బ్లాక్‌లో అహ్మద్, క్రాంతి దంపతులు నివాసం ఉంటున్నారు. భర్త అహ్మద్ ఏసిన మెకానిక్ గా, భార్య క్రాంతి ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరిద్దరూ ఏడాదిన్నర క్రితం కులాంతర వివాహం చేసుకున్నారు. ప్రారంభంలో వారి జీవితం సాఫీగా సాగినా, ఇటీవల కాలంలో ఇద్దరు మధ్య తరచూ గొడవలవుతున్నాయి. ఇంతకుముందు పోలీస్ స్టేషన్లో కూడా పలు సందర్భాల్లో రావటంతో పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించిన సందర్భాలు ఉన్నాయి. ఇద్దరు వేరువేరు మతాలు కావటంతో ఓ పక్క రంజాన్, మరోపక్క ఈస్టర్ ఉపవాస దినాలు

మిగతా 3లో

## దూరదర్శన్ లో జిల్లా స్ట్రింగర్ల ఎంపానెల్‌మెంట్‌కు గడువు పెంపు

**ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల కోసం డీడీ న్యూస్ స్ట్రింగర్ల నియామకం**

**గుంటూరు మేజర్ న్యూస్:** దూరదర్శన్ న్యూస్ ప్రాంతీయ వార్తా విభాగం, విజయవాడ 2026 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోసం వార్తల సేకరణ నిమిత్తం జిల్లా ప్రతినిధులు

మిగతా 3లో



## కారుణ్య నియామకాల్లో అర్హులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టినా అధ్యక్షతన కారుణ్య నియామకాల ప్రక్రియ ద్వారా అర్హులైన ఇద్దరు అభ్యర్థులకు ఆఫీసు సబర్డినేట్ గా నియామక ఉత్తర్వులు అందజేశారు. కోలా ఆశిష్ బెన్నీ ను ఎంపీపీ ఆఫీస్ నరసరావుపేట లో ఏ హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు ను జిల్లా పరిషత్

3 లో

## ప్రపంచ ప్రమాణాలతో లైబ్రరీ ఏర్పాటు



**తాడేపల్లి మేజర్ న్యూస్ :** ప్రపంచస్థాయి ప్రమాణాలతో జ్ఞాన కేంద్రంగా అమరావతి స్టేట్ సెంటర్ లైబ్రరీని తీర్చిదిద్దుతామని ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర సంస్కృతికి చిన్నంగా ఈ లైబ్రరీ ఉండాలని ఉండవల్లి లోని ఆయన నివాసంలో శుక్రవారం విద్యాశాఖ ఉన్నత అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. లైబ్రరీ నిర్మాణ

3 లో

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

**రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిలధ్వజం**

మిగతా 04



## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 22వ తేదీన జిల్లాకు రానున్న దృష్ట్యా ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ శుక్రవారం పరిశీలించారు. కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింథియా, కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్, తపాల శాఖ ఉన్నత ఉద్యోగులతో

3 లో

# పల్నాడులో సిమెంట్ కంపెనీల కబంధ హస్తాల్లో 6 వేల ఎకరాల భూములు



ఆక్షరాలు పూర్తిగా చెదిరిపోయిన అంబుజా సిమెంట్స్ బోర్డు

మొదటి పేజీ తరువాయి

సుమారు 28 ఏళ్ల క్రితం 1998 లో సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం పేరుతో గురజాల, దాచేపల్లి మండలాల్లోని నడికుడి, అలుగుమల్లిపాడు, బూదవాడ, గోగులపాడు గ్రామాల పరిధిలో రైతులకు అధిక ధర, పిల్లలకు ఉద్యోగాలు ఆశచూపి సుమారు 2,000 ఎకరాలు కొనుగోలు చేసి, ఇంతవరకు ఆ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు. భూముల కొనుగోలు సమయంలో ఉద్యోగాలకు అర్హులైన యువకులు నేడు వృద్ధాప్యం లో ఉన్నారు.అప్పట్లో ఎకరం రూ.60 వేల నుండి లక్ష వరకు కొనుగోలు చేయగా, నేడు ఆ భూముల మార్కెట్ ధర రూ.30 లక్షల వరకు ఉందని యరపతినేని పేర్కొన్నారు.అధేవిధంగా దాచేపల్లి మండలం లోని గామాలపాడు గ్రామం లో 2006 లో మై హోం సిమెంట్స్ ఫ్యాక్టరీ నిర్మాణం పేరుతో రైతుల నుండి సుమారు 1500 ఎకరాలు తీసుకొని నేటికీ 20 ఏళ్లు అవుతున్నా ఇంతవరకు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టలేదని



అసెంబ్లీలో భూముల గురించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని

భూములిచ్చిన రైతులు పక్క నున్న ఫ్యాక్టరీ లో రోజు వారీ కూలీలగాను, మరికొందరు దగ్గరలో ఉన్న ముగ్గు మిల్లులకు వెళుతున్నారని ఆయన సభ దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా దాచేపల్లి మండలం లోని మాదినపాడు గ్రామం లో రాజపుష్ప కంపెనీ పేరుతో 500 ఎకరాలు, ఇదే దాచేపల్లి మండలం లోని తంగెడ గ్రామం లో హిమామి కంపెనీ పేరుతో 1000 ఎకరాలు 2010 లో, దాచేపల్లి, మాచవరం మండలాల్లోని తంగెడ,వేమవరం, పిన్నెల్లి గ్రామాల పరిధిలో సరస్వతీ సిమెంట్ పేరుతో సుమారు 1200 ఎకరాలు 2011 లో , గురజాల మండలం లోని దైద, గొట్టిముక్కల గ్రామాల్లో సంఘీ సిమెంట్స్ పేరుతో సుమారు 2,500 ఎకరాలు 2002,03 సంవత్సరాల్లో రైతుల వద్ద నుండి భూములు తీసుకుని ఇంతవరకు ఏ ఒక్క కంపెనీ కూడా ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టలేదన్నారు. ఇంతవరకు ఫ్యాక్టరీలు నిర్మాణం చేపట్టకపోవడంతో రైతులకు వ్యవసాయం లేక కూలీలకు ఉపాధి లేక పట్టణాలకు వలస పోతున్నారని యరపతినేని మాట్లాడారు.మరీ అంబుజా సిమెంట్ పేరుతో భూముల్ని తీసుకుని అల్ట్రా టెక్ కంపెనీ కి అమ్ముకున్నారని, అల్ట్రాటెక్ కంపెనీ నుండి చివరకు అదానీ గ్రూప్ నకు ఆ భూముల్ని కట్టబెట్టారని,రైతుల భూములు వందలాది ఎకరాలు తీసుకొని బ్యాంక్ లో తనాఖా పెట్టుకుంటున్నారని యరపతినేని ప్రస్తావించారు.రైతులు, ప్రభుత్వం నుండి తీసుకున్న భూముల్ని తీసుకుని ఇంతవరకు ఫ్యాక్టరీలు నిర్మించని కంపెనీలకు సంబంధించి విచారణ జరిపి నిరుపయోగంగా ఉన్న భూముల్ని వెంటనే రైతులకు అప్పగిస్తే ఆ భూముల్లో రైతులు వ్యవసాయం చేసుకుంటారని, ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టే సమయంలో రైతులు వారి భూముల్ని వారికి అప్పగిస్తారని, ఎప్పటికీ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టని కంపెనీల భూముల్ని శాశ్వతంగా రైతులకు అప్పగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యరపతినేని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కారుణ్య నియామకాల్లో అర్హులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

మొదటి పేజీ తరువాయి

ఉన్నత పాఠశాల గారపాడు లో ఆఫీసు సబార్డినేట్ గా నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ క్రిస్టినా మాట్లాడుతూ నూతన సంవత్సరం ఒక మంచి పనితో ప్రారంభించడం చాలా ఆనందం గా వుంది అని అన్నారు. క్రొత్తగా ఉద్యోగాలు పొందిన వారు కష్టపడి పని చేయాలని, తప్పకుండా ఎసిసి రూల్స్ తప్పని సరిగా తెలుసుకొని పాటించాలి అని, ఆఫీసు లో ఇతర ఉద్యోగులతో మంచిగా ప్రవర్తించాలి అని, మీ తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జ్యోతి బసు , డిప్యూటి సీఈఓ సిహెచ్ కృష్ణ , అకౌంట్స్ ఆఫీసర్ శామ్యూల్ పాల్ , ఎ సెక్షన్ ఏవో నిర్మల భారతి పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

## సర్పంచి రాగిడి నరేష్



**మాచవరం, మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ హైస్కూలు మాచవరం 1991-1992వ సంవత్సరంలో పదో తరగతిచదువుకున్నటువంటి విద్యార్థుల బ్యాచి 34.. సంవత్సరాముల తరువాత ఈనెల 22న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని పురస్కరించుకొని హైస్కూలు హెడ్మాస్టర్ వరప్రసాదరావు సంప్రదించి వారి అభ్యర్థన మేరకు స్కూల్ నందు విద్యార్థులకు మంచి గాలి నీడ వాతావరణం గ్రీనరీ డోవలప్మెంట్ చేసేకార్యక్రమం లో భాగంగా 55 మొక్కలు దేవతా వృక్షాలు ఫలసాయాన్ని ఇచ్చే వృక్షాలు నీడనిచ్చే వృక్షాలు. అందాన్ని ఇచ్చే వృక్షాలు వివిధజాతుల 55 వృక్షాల చెట్లు ముందస్తుగా హై స్కూల్ పూర్వ విద్యార్థి చెవుల రామకృష్ణ హనుమంతరావు నాటించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మాచవరం మేజర్ గ్రామపంచాయతీ, మాజీ సైనికుడు సర్పంచ్ రాగిడి నరేష్ ఆధ్వర్యంలో పర్యవేక్షణలో జరిగింది. స్కూలులో ఉన్న అటువంటి టీచర్స్, బోదననేతర సిబ్బంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ వరప్రసాద్, ప్రెసిడెంట్ రాగిడి నరేష్ మొక్కల యొక్క సంరక్షణ బాధ్యత ప్రాధాన్యత వివరించారు. విద్యార్థులు పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు వృక్షోరక్షతి రక్షితః వన సంరక్షణ మన సంరక్షణ ఇంటింటా చెట్టు ఊరంతా వనం. అంటూ స్లొగన్స్ తో హై స్కూల్ ప్రాంగణం మార్మోగిపోయింది. మొక్కలు నాటే కార్యక్రమం సంతోషంగా సందడిగా విజయవంతంగా జరిగింది.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

కలసి తపాలా శాఖ గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం బొమ్మిడాల నగర్ సత్యసాయి స్పిరిట్యువల్ సొసైటీ ట్రస్ట్ ప్రాంగణంలో 22వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు ప్రారంభం కానుంది. బొమ్మిడాల నగర్ సత్యసాయి స్పిరిట్యువల్ సొసైటీ ట్రస్ట్ ప్రాంగణంలో ప్రముఖులకు, ఉద్యోగులకు పార్కింగ్, వేదిక నిర్మాణం, తదితర అంశాలను తనిఖీ చేశారు. ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు జరగాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రం నలుమూలల నుండి దాదాపు 8 వేల మంది తపాలా శాఖ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని, ఆ మేరకు అన్ని సౌకర్యాలు పక్కాగా ఉండాలని అన్నారు. తాగునీరు మరుగుదొడ్లు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, అదనపు ఎస్పీ జి.వి. రమణ మూర్తి, డీఎస్పీలు అజీజ్, బి. శ్రీనివాస రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, రహదారులు భవనాలు శాఖ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస మూర్తి, ట్రాన్స్ కో పర్యవేక్షక ఇంజనీర్ రమేష్, తహసిల్దార్ సుభాని, తపాల శాఖ పర్యవేక్షకులు యలమందయ్య, ఆర్.టి. సి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో దారుణం

# భర్తను హత్య చేసిన భార్య

మొదటి పేజీ తరువాయి

కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం భార్య క్రాంతి ఫోన్ లో దైవ భక్తి గీతాలు పెట్టుకుంది. అహ్మద్ సౌండ్ తగ్గించమని పలుమార్లు అడిగిన సౌండ్ తగ్గించకపోవడంతో ఇద్దరు గొడవపడ్డారు. ఇద్దరు మధ్య వాగ్వివాదం చెలరేగి గొడవ తీవ్ర రూపం దాల్చడంతో భార్య క్రాంతి వంటగదిలోని కూరగాయల కోసే కత్తితో అహ్మద్ ను పొట్టలో పొడిచింది. దీంతో అహ్మద్ సొమ్మసిల్లి పడిపోవడంతో స్థానికులు గమనించి వారి ఇంట్లోకి వచ్చారు. ఈ లోపు క్రాంతి అహ్మద్ తల్లికి ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పటంతో ఆమె అక్కడికి చేరుకుంది. స్థానికులు 112 కు కాల్ చేయగా పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు 108 కి సమాచారం ఇచ్చారు.. 108 లో అహ్మద్ ను బంధువులు చినకాకానిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి వేరే ఆసుపత్రికి తీసుకెళ్లమని చెప్పగా విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ అహ్మద్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. జరిగిన ఘటనపై మృతుని బంధువులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దూరదర్శన్‌లో జిల్లా స్ట్రింగర్ల ఎంపానెల్‌మెంట్‌కు గడువు పెంపు

మొదటి పేజీ తరువాయి

(స్ట్రింగర్ల) ఎంపానెల్‌మెంట్‌కు దరఖాస్తుల స్వీకరణ గడువు 10 మార్చి, 2026 వరకూ పొడిగించింది. జర్నలిజంలో అనుభవం కలిగిన వారిని నుంచి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆర్ ఎన్ యు (ప్రాంతీయ వార్త విభాగం), డీడీకే విజయవాడ హెడ్ ఆఫ్ న్యూస్ షఫీ మహమ్మద్, ఐ ఐ ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి నెలలో ఒక ప్రకటన ద్వారా స్ట్రింగర్ల నియామాకానికి ఆహ్వానించిన గడువు 20 ఫిబ్రవరితో ముగుస్తోంది. అయితే ఈ ధరఖాస్తుల స్వీకరణ గడువును 10 మార్చి, 2026 సాయంత్రం 5 గంటల వరకూ పొడిగించడం జరిగింది. పాత్రికేయ రంగంలో అనుభవం, అభిరుచి ఉన్న ఇతరులు ఈ స్ట్రింగర్ల ఎంపానెల్మెంట్ కు ధరఖాస్తు చేయవచ్చు. ప్రసార భారతి నియమ నిబంధనలు అనుసరించి ఇతర సంస్థల్లో పని చేస్తున్న వ్యక్తులూ కూడా స్ట్రింగర్లుగా ఎంపికైతే దూరదర్శన్ లో కూడా వార్తలు అందించి అధనపు ఉపాధి పొందవచ్చును. ఈ ఎంపానెల్‌మెంట్ ద్వారా జిల్లా స్థాయిలో వార్తలు, ప్రస్తుత వ్యవహారాలు, క్రీడలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి దూరదర్శన్ న్యూస్‌కు అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు తాము దరఖాస్తు చేస్తున్న జిల్లాలోనే నివసిస్తూ, అక్కడే పనిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు రూ.1,180 ప్రాసెసింగ్ ఫీజుతో కూడిన దరఖాస్తులను దూరదర్శన్ కేంద్రం, విజయవాడలోని ప్రాంతీయ వార్తా విభాగానికి సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 10 మార్చి, 2026 సాయంత్రం 5 గంటల వరకుగా నిర్ణయించినట్లు తెలిపారు.ఈ ఎంపానెల్‌మెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు మరియు దరఖాస్తు విధానం వంటి సమాచారం క్రింది నోటిఫికేషన్‌లో ప్రసార భారతి వెబ్ సైట్లో పొందుపరిచినట్లు వెల్లడించారు.నోటిఫికేషన్ లింక్: https://prasarbharati.gov.in/wp`content/uploads/2026/02/RNU `DDK`vijayawada`Stingers`corrigdm.pdf ద్వారా అప్లై చేయాలని సూచించారు.

## ప్రపంచ ప్రమాణాలతో

# లైబ్రరీ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

నమూనాను పరిశీలించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పాటు ఆధునిక సాంకేతిక తను అందిపుచ్చుకునే విధంగా నిర్మించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. 15 లక్షలకు పైగా పుస్తకాలు అందులో ఉంచాలని విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడాలని కోరారు. పదో తరగతి విద్యార్థుల 100 రోజుల ప్రణాళికను అధికారులతో చర్చించారు ఈ కార్యక్రమంలో విద్యా శాఖ కమిషనర్ వి విజయరామరాజు సమగ్ర స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి శ్రీనివాసరావు పబ్లిక్ లైబ్రరీ డరెక్టర్ కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

- కూలీల సరఫరా చేసే కేంద్రాలుగా మారనున్న గ్రామాలు
- రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిలధ్వజం



**తెనాలి, మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి కొత్త చట్టాన్ని బిజెపి ప్రభుత్వం అమల్లోకి తెచ్చి కూలీలను సరఫరా చేసే కేంద్రాలుగా గ్రామాలను మార్చబోతున్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ధ్వజమెత్తారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర శుక్రవారం తెనాలి చేరుకుంది. స్థానిక మార్కెట్ సెంటర్ లోని అన్నాబత్తుని సత్యనారాయణ పురవేదిక వద్ద ఏర్పాటు చేసిన సభలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన ఉపాధి హామీ కూలీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం షర్మిల మాట్లాడుతూ దేశ చరిత్రలో మహోన్నత వ్యక్తిగా పేరుగాంచిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం యొక్క పేరును కేంద్ర ప్రభుత్వం దురుద్దేశంతోనే మార్చిందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ పేరుతో ఆనాడు జాతీయ కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి పనులు లేక అల్లాడుతున్న కూలీలకు ఉపాధిని కల్పిస్తే ఆ పథకాన్ని నేడు తమ స్వలాభం కోసం కాంట్రాక్టర్ల చేతిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ పనులు లేని సమయంలో గ్రామాలలో వ్యవసాయ ఆదారిత కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ నేరుగా కూలీలకే సొమ్ము చెల్లించే పథకాన్ని ఆనాడు మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి సక్రమంగా అమలు చేశారని అన్నారు. సొంత కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చే ఉద్దేశంతోనే ఉపాధి హామీ పథకంలో మార్పులు చేసి గ్రామాల్లో ఉన్న పేదలను గుత్తే దారులకు కాంట్రాక్టు పనులకు వాడుకునే విధంగా కాంట్రాక్టర్ చేతికి పేదల అప్పగించడం బిజెపి కుయుక్తికి నిదర్శనం అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గతంలో గ్రామాలలో పంటకాలువలు త్రవ్వించడం, గ్రామాల్లో అవసరమైన ఇతర పనులు ఉపాధి కూలీల చేత చేయించే వారిని తద్వారా గ్రామాభివృద్ధి జరిగేదని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా గ్రామాలలో అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని ప్రారంభించిందని ఉద్యమానికి అందరూ తమ వంతు సహకారాన్ని అందించాలని ఆమె కోరారు. మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేశారని ఆరోగ్యశ్రీ ,108, ఫీజు రియంబర్స్మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డికే చెందుతుందని అన్నారు. నేడు ఆరోగ్యశ్రీ కింద రూ. 2800కోట్ల బకాయిలు, ఫీజు రీయింబర్స్మెంట్ కు వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నా పాలకులు పట్టించుకోకపోవడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో నిబద్ధతో పనిచేస్తుందని రుణమాఫీ, ఉచిత విద్యుత్తు వంటివి అందుకు సాదృశ్యం అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రూ. 11 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని కేంద్రం నుండి నిధులు రాబట్టలేక అప్పు రూపంలో డబ్బులు తీసుకువస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దించి భవిష్యత్ తరాలను ఏమి చేయాలని అనుకుంటున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సమయంలో ప్రకటించిన ప్రత్యేక హోదా ఇన్ని సంవత్సరాల గడిచిన తీసుకురాలేకపోయారని, టిడిపి నేత చంద్రబాబు, జనసేన నేతపవన్ కళ్యాణ్, వైసీపీ నేత జగన్ ఎవరు కూడా బిజెపిని ప్రశ్నించే స్థాయిలో లేరని విమర్శించారు. కేంద్ర వద్ద సాగిలపడుతూ రాష్ట్రానికి రావాల్సిన నిధులు అడగలేక రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే వేల సంఖ్యలో పరిశ్రమలు వస్తాయని తద్వారా యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని పోలవరం ప్రాజెక్టును వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొస్తే దాన్ని కూడా ఇష్టం వచ్చినట్లుగా మార్పులు చేయడం శోచనియమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటుందని, కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలో తీసుకువచ్చేందుకు అందరూ కంకణం కట్టుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మస్తాన్ వలి, తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు , పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశ పరీక్ష కు దరఖాస్తులు

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లోని మోడల్ స్కూల్లో 2026-27 విద్యా సంవత్సరం లో 6వ తరగతి ప్రవేశ పరీక్ష కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్ రవికుమార్ శుక్రవారం తెలిపారు.డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు 6వ తరగతి ప్రవేశ పరీక్ష కు దరఖాస్తులు ఈ నెల 24 వ తేదీ నుండి ఆన్ లైన్ లో స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.దరఖాస్తులు, పరీక్ష ఫీజు చెల్లింపు నకు చివరితేదీ మార్చి 31వ తేదీ కాగా, ఏప్రిల్ 12 వ తేదీ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.అర్హుల జాబితా ఏప్రిల్ 27వ తేదీ వెలువడుతుందన్నారు.ఏప్రిల్ 30వ తేదీన 6వ తరగతి లో చేరే విద్యార్థుల జాబితా వెలువడుతుందన్నారు.జూన్ నెల లో క్లాసులు ప్రారంభమవుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.ప్రవేశ పరీక్ష ఫీజు ఒసి,బిసి లకు రూ.200లు, ఎస్సీ, ఎస్టీ లకు రూ.125 లు ఆన్ లైన్ లో చెల్లించ వలెనని ప్రిన్సిపాల్ తెలిపారు.అసక్తి గల వారు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

## రెండు కుటుంబాలకు ఓదార్పు ఒక కుటుంబానికి ఆశీర్వాదం



**తాడికొండ మేజర్ న్యూస్ :** తాడికొండ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వనమా బాల వజ్రబాబు డైమండ్ బాబు యొక్క పర్యటన శుక్రవారం నాడు రెండు కుటుంబాలకు ఓదార్పు, ఒక కుటుంబానికి ఆశీర్వాదం చేశారు. ముందుగా శుక్రవారం ఉదయం ఫిరంగిపురం మండలం గుండాలపాడు లో గోదా మాణిక్యరావు మరణించగా ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి వారి కుటుంబాన్ని ఓదార్చారు.అనంతరం మేడికొండూరు మండలం వరగానిలో మర్రి వినోద్ కుమార్ తండ్రి మర్రి వెంకట్రావు చనిపోగా ఆయన పార్ధివదేహానికి పూలమాలలు వేసి కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం గుంటూరులోని అచ్చాల వెంకటరెడ్డి అనిత దంపతుల కుమార్తె నాగజ్యోతి వివాహ వేడుకలో పాల్గొని నాగజ్యోతి మధుసూదన్ రెడ్డి నూతన జంటను ఆశీర్వదించారు. ఈ విధంగా వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వనమా బాల వజ్రబాబు పర్యటన రెండు కుటుంబాలకు ఓదార్పు ఒక కుటుంబానికి ఆశీర్వాదం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాన ధర్మాలతో మెరుగైన సమాజం

- షేక్ సల్మాన్ హిమాయతి



**మంగళగిరి, మేజర్ న్యూస్:** దాన ధర్మం (సదఖా) తో మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చని షేక్ సల్మాన్ హిమాయతి అన్నారు. మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం బసవతారక నగర్ మస్జిద్ ఏ మొహమ్మద్ లో శుక్రవారం ఆయన ప్రసంగించారు. దానధర్మాల వల్ల ఎన్నో లాభాలు ఉంటాయని చెప్పారు. తల్లిదండ్రుల కొరకు, బంధువుల కొరకు, అనాధల కొరకు, నిరుపేదల కొరకు, బాటసారుల కొరకు ఖర్చు చేయాలన్నారు. తల్లిదండ్రులు, పిల్లల బాధ్యతల నుంచి తప్పించుకుంటే పెద్ద పాపం అవుతుందన్నారు. దానధర్మాలు సమాధి శిక్ష నుంచి కాపాడబడతాయని చెప్పారు. ఆనాటి కాలంలో దైవప్రవక్త మొహమ్మద్ (స. అ. సం) ఎన్నో దాన ధర్మాలు చేసేవారిని, నేటి ముస్లిం సమాజం దానధర్మాల విషయంలో ఎంతో వెనుకబడి ఉందన్నారు. ధన త్యాగం వల్లనే ఇస్లాం వ్యాపించిందని, ఆనాటి కాలంలో సహాబాలు సైతం తమ పూర్తి ఆస్తులను దానధర్మం చేశారని గుర్తు చేశారు. దానధర్మాలు చేయడంవల్ల ప్రకృతి వాతావరణంలో సైతం మెరుగైన మార్పులు వస్తాయన్నారు.అతివృష్టి, అనావృష్టి అనేవి ఉండవన్నారు. అల్లాహ్ మార్గంలో మనం ఖర్చు చేస్తే... అల్లా మన మీద ఖర్చు చేస్తాడన్నారు. నేటి సమాజంలో ఎన్నో రుగ్మతలు ఉన్నాయని, వాటిని సైతం దానధర్మాలతో రూపుమాపవచ్చన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఎక్కువగా దానధర్మాలు చేయాలన్నారు. సగం ఖర్జూరమైనా ఇచ్చి మిమ్మల్ని మీరు నరక శిక్ష నుంచి కాపాడుకోవాలని దైవప్రవక్త మొహమ్మద్ (స. అ. సం.) సూచించారని తెలిపారు.

## అవయవ దాత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది- తహసీల్దార్ గోపాలకృష్ణ



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి పట్టణం పినపాడుకు చెందిన పెరుగు అమర్ బాబు రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయ్యి అవయవ దానం చేయడం ద్వారా మరెందరికో జీవదానం చేశారు. వారి కుటుంబ సభ్యులు ఎఫ్ ఎం సి కోసం దరఖాస్తు చేసుకోగా మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనలతో తహసీల్దార్ ఒక్కరోజులోనే మంజూరు చేశారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్ కె వి గోపాలకృష్ణ స్వయంగా అమర్ నివాసానికి వెళ్లి వారి తల్లికి సర్టిఫికెట్ అందజేశారు. అదేవిధంగా 35 కిలోల బియ్యం కార్డు మంజూరుకు ఆమోదం తెలుపగా, అవయవ దానం చేసిన వ్యక్తి తల్లికి ప్రభుత్వం తరఫున పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట రెవెన్యూ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# రేపు శ్రీకంఠ శివాచార్యులవారి జయంతి వేడుకలు

**తెనాలి, మేజర్ న్యూస్ :** శైవాగమ మూలపురుషులు శ్రీకంఠ శివాచార్యులవారి జయంతి వేడుకలు ఓంకార ఆశ్రమంలో నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి హరిప్రసాద్ తెలిపారు. స్థానిక బుర్రిపాలెం రోడ్ లోని ఓంకారేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకంఠ శివాచార్యుల జయంతి ఉత్సవాలను ఈనెల 22వ తేదీ విశేష పూజలతొ నిర్వహించనున్నట్లు తెలిపారు. శైవాగమ పండితులు శరభేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపకులు మామిళ్ళపల్లి మృత్యుంజయ ప్రసాద్ మాట్లాడుతు జగద్గురువులైన శ్రీకంఠ శివాచార్యులు శైవాగమ విధానాని ఆద్యులని తెలిపారు.శివాద్వైత మతములను నెలకొల్పి, ముఖ్యశిష్యులను మఠాధిపతులుగా నెలకొల్పినట్లు స్కాంద పురాణం చెబుతుందని వివరించారు. శైవాగమ వికాసానికి విశిష్ట సేవచేసిన శ్రీకంఠ శివాచార్యుల వారి వైశిష్యాన్ని వివరించారు. శివాచార్య జయంతి ఉత్సవాల్లొ ప్రధానంగా పట్టణంలోని శివాలయాల్లో ఉండే అర్చక స్వాములను సత్కరించనున్నట్లు తెలిపారు. శ్రీకంఠ శివాచార్యులు క్రీస్తు పూర్వం 1616వ సంవత్సరంలో అవతరించారని, 300సంవత్సరాలు జీవించారని చెప్పారు. శివాంశ సంభూతులైన అష్టాదయ యోగాచార్యులలో ఒకరైన శివాచార్యులను స్మరించుకుంటు నిర్వహించే జయంతి ఉత్సవాలలో భక్తులు, శివార్చకులు పాల్గొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవావలన్నారు. తొలుత జయంతి వేడుకల కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో స్వర్ణకుమార్ శర్మ, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతమ్మ తల్లి చిన్న తిరునాళ్ళు పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అమ్మవారి మాలధారణ సమితి రాష్ట్ర అధ్యక్షులు అన్నం సైదులు స్వామి, భక్తులు

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లోని తంగెడ రోడ్డు లో గల పాత తిరుపతమ్మ తల్లి దేవాలయం ఆవరణలో శుక్రవారం శ్రీ తిరుపతమ్మ తల్లి చిన్న తిరునాళ్ళు పోస్టర్లు భక్తులు ఆవిష్కరించారు.ప్రముఖ పుణ్యక్షేత్రం పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ తల్లి సమేత గోపయ్య స్వాముల చిన్న తిరునాళ్ళు మార్చి నెల 4 వ తేదీ నుండి 8 వరకు జరుగుతాయని,ఈ సందర్భంగా అమ్మవారి కుంకుమ బళ్ళు పోస్టర్లు ఆవిష్కరించినట్లు అమ్మవారి మాలధారణ సమితి రాష్ట్ర అధ్యక్షులు అన్నం సైదులు స్వామి తెలిపారు.ఈ కార్యక్రమం లో సంకురాత్రి రామయ్య స్వామి, ధర్మపత్ని, పూజారి భవానమ్మ, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

## నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న- అంబటి మురళీకృష్ణ



**పొన్నూరు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం కొత్త రెడ్డిపాలెం గ్రామంలో ఉన్న శ్రీ సీతారామాంజ నేయ స్వామి వార్ల నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి. మురళీకృష్ణ పాల్గొన్నారు. స్వామివారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలు అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టేషన్ నిర్మాణ పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం ఎస్పీ



**తాడేపల్లి మేజన్ న్యూస్ :** పోలీస్ స్టేషన్ నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్అ న్నారు. శుక్రవారం తాడేపల్లి పోలీస్ స్టేషన్ను ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి కార్యకలాపాలను సమీక్షించారు. ప్రాంతాలవారీగా కేసుల నమోదును పరిశీలించి రౌడీషీటర్లను గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని పద్ధతి మార్చుకోకపోతే చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకోవాలని సిబ్బందిని కోరారు. స్టేషన్ రికార్డులు పరిశీలించి కేసుల వివరాలు తెలుసుకొని విచారణ వేగవంతం చేయాలని కోరారు. స్టేషన్ పరిశుభ్రంగా ఉంచుతూ స్టేషన్కు వచ్చే వారి పట్ల మర్యాదగా ఉండాలన్నారు. అధికారులు సిబ్బంది పరస్పరం అవగాహన కలిగి ఉండాలని సలహానిచ్చారు. స్టేషన్ పరిధిలో ఉన్న సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించి ఎప్పటికప్పుడు పరివేక్షించాలన్నారు. గంజాయి పేకాట కోడిపందాలను కట్టడి చేయాలని గంజాయి విక్రయతలపై ఉక్కు పాదం మోపాలని తెలిపారు. వీఐపీ వీవీఐపీ ల భద్రతపై సున్నిత ప్రాంతాల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వీరేంద్రబాబు ఎస్ఐలు ఖాజావలి సాయి కరణ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని పెరేడ్ లో పాల్గొనడం శుభపరిణామం




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** స్థానిక బిజెపి ఎస్ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ రెండవ సంవత్సరం చదువుతున్న క్యాడెట్ వేల్పుల రవి గత నెల జనవరి 26వ తేదీన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల ప్రధానమంత్రి పెరేడ్ లో పాల్గొన్నారని తమ కళాశాల విద్యార్థి పాల్గొనడం ఇంతటి ఘనత సాధించడం తమ కళాశాలల కు గర్వకారణమని కళాశాల పాలకమండలి అధ్యక్షులు పోలిశెట్టి శ్యామ్ సుందర్ తెలియజేశారు. కళాశాల సెక్రటరి, కరస్పాండెంట్ కె.వి బ్రహ్మం భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని మంచి అభివృద్ధి సాధించాలని, క్రమశిక్షణ, దేశభక్తి, దేహదారుఢ్యశీ వంటి కార్యక్రమాలు అలవడుతాయని, ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడానికి కళాశాల యాజమాన్యం చాలా ప్రోత్సాహం అందిస్తుందని మేజర్ పి కుమార్ రాజా తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనిత, అధ్యాపక అధ్యాపకేతర బృందం క్యాడేట్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం

- మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి
- వైస్సార్సీపీ పార్టీ సైన్యంతో పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణం ఏర్పాటు
- తిరుపతి లడ్డు ప్రసాదం పై అవాస్తవాలు చేస్తున్న ఉమ్మడి ప్రభుత్వం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా సంస్థాగత కమిటీల నిర్మాణం పై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పార్లమెంట్ పరిశీలకులు పూనూరి గౌతమ్ రెడ్డి, స్టేట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీలు యనమల మురళీధర్ రెడ్డి, హనుమయ్య, అంజి రెడ్డి , శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పల్నాడు జిల్లా వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణం చేయడం జరుగుతుందని ,ప్రతి నియోజకవర్గంలో 29 అనుబంధ విభాగాలు, మండల మరియు పట్టణ కమిటీల నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క నియోజక వర్గ నుంచి సుమారు 700 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక సైన్యం ఏర్పాటు చేయటం జరుగుతుంది. పల్నాడు జిల్లా వ్యాప్తంగా 70% కమిటీల ఏర్పాటు పూర్తయిందని మిగతా 30% పూర్తిచేసుకుని ఏప్రిల్ నెలలో ఐడెంటిఫికేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలు పెడుతున్నామన్నారు. వీరందరికీ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ మరియు న్యాచురల్ డెత్ ఇన్సూరెన్స్ కూడా వర్తింపజే యనున్నామని, రెండో ఫేజ్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుంది. సభ్యుడి గా నమోదైన ప్రతి ఒక్క కార్యకర్తకు కూడా ఇన్సూ రెన్స్ వర్తింపజేయున్నామని తెలియజేశారు. జూలై 12 వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి నాటికి పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తి చేసుకుంటుందని ,ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తల నుంచి మంచి స్పందన లభిస్తుందని తెలియజే శారు. చంద్రబాబు నాయుడు తిరుపతి లడ్డు నెయ్యి గురించి పదేపదే అబద్ధాలు చెప్పి ,ప్రజల్ని మోసగించి మోసపూరిత ఆరోపణ లతో ప్రజల్ని నమ్మించే కార్యక్రమం చేస్తున్నాడని, వాస్తవాలు తెలుసుకోకుండా ఆ దేవదేవుడైన తిరుపతి తిరుమల దేవస్థానం సెంటిమెంట్ మీద తప్పుడు ప్రచారం చేశాడని ,తిరుపతి లడ్డు నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని పదేపదే తప్పుడు ప్రచారం చేశాడని , ఒక బాధ్యతమైన రాష్ట్ర పెద్దగా ఉండి ఇటువంటి అబద్ధాలు ప్రచారం చేయటం ఎంతవరకు సమంజసమన్నారు. ఆ దేవదేవుడు చంద్రబాబు నాయుడు చేసిన తప్పులకు హెరిటేజ్ ఇందా పూర్ డైరీ లింకుల విషయంలో మొట్టికాయలు వేయడం జరుగుతుందన్నారు. గతంలో 320 రూపాయలకు కొనుగోలు చేస్తున్న నెయ్యి ప్రస్తుతం ఇందాపూర్ డైరీ నుంచి 650 రూపా యలకు ఎందుకు కొనుగోలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇందాపూర్ డైరీ కోసం టీటీడీ నకు నెయ్యి సరఫరా చేసే డైరీ కేవలం తొమ్మిది కిలో మీటర్ల లోపు ఉండాలనే నిబంధనలను సడలిం చి 1500 కి.మీ దూరంలో ఉన్న ఇందాపూర్ డైరీ కి ఈ కాంట్రాక్టు అన్యాయంగా కట్టబెట్టారని చంద్రబాబు నాయుడు వైఖరి చూసిన ప్రజలు అసహ్యించుకుం టున్నారని తెలియజేశారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి తిరుపతి ఏడుకొండల పరిధిని పెంచి 336 కిలోమీటర్లు ఏడుకొండలకు సంబంధించినవని జీవో జారీ చేశారని, అదేవిధంగా తిరుమలలో అన్యమత ప్రచారం చేయకూడదని మరొక జీవో జారీ చేశారని, అయితే చంద్రబాబు నాయుడు మటుకు రెండు కొండలని మేము చెప్తే వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఏడుకొండలు అని జీవో జారీ చేశారని, మేము అధికారంలోకి వస్తే ఈ రెండు జీవోలను రద్దు చేస్తా మని దారుణమైన మాటలు మాట్లాడాడని భగవం తుడితో పెట్టుకున్న వారెవరు బాగుపడరని ,సర్వ నాశనం అయిపోతారని చంద్రబాబు నాయుడు కూడా నామరూపాలు లేకుండా పోయే రోజు దగ్గరపడిందని తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సోషల్ మీడియా ఒక గొప్ప వరమని సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు చంద్రబాబు నాయుడు చెప్తున్నా అబద్దాలను ఖండిస్తూ సాక్షాలతో సహా వీడియోలు పెడుతున్నారని తెలియజేశారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు సాంస్కృతిక పోటీలు

**గుంటూరు మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 ని పురస్కరించుకొని ఏపీ ఎన్జీజీవోస్ గుంటూరు జిల్లా వారి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లాలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులకు మార్చి మూడు, నాలుగు తేదీలలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం ఏడు గంటల వరకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడును, ఏడవ తేదీ శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు జరుపబడును జిల్లాలోని మహిళ ఉద్యోగులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా తెలియజేస్తూ గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి శ్యాంసుందర్ శ్రీనివాస్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ నాగుల్ షరీఫ్, ఆధ్వర్యంలో కార్యక్రమానికి సంబంధించిన పాంప్లెట్ విడుదల చేయడమైనది, ఈ కార్యక్రమంలో జిల్లా ఉమెన్ వింగ్ చైర్ పర్సన్ ఎస్ కె తాజున్నీసా, కన్వీనర్ ఎం విజయలక్ష్మి, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులందరూ అసంఖ్యాకంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.



# దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన సదస్సు




**తెనాలి, మేజర్ న్యూస్:** స్థానిక చినరావూరులోని ఆవుల గోపాలకృష్ణమూర్తి మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ దోమల ద్వారా వ్యాపించి వ్యాధులు, వాటి నివారణ మార్గాలను విద్యార్థులకు వివరించారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వ లేకుండా చూడాలని సూచించారు. పట్టణ ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి మాట్లాడుతూ దోమతెరల ప్రాముఖ్యత నీటి నిల్వలు కలిగే అనర్థాలు జ్వరాలు వచ్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను తెలియచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాలకొల్లు నందకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య సిబ్బంది చెప్పిన విషయాలు అవగాహన చేసుకుని ఆచరణలో పెట్టడమే కాక ఇతరులకు కూడా తెలియచేసి బహుళ ప్రచారం చేయాలని కోరారు. ఆరోగ్య సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులతో దోమలపై అవగాహన డిబేట్ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలమ్మ, కొండలు, శాంతి, ఆరోగ్య పర్యవేక్షకులు దీపాల శ్రీనివాసరావు , ఆరోగ్య కార్యకర్తలు , చినరావూరు శానిటరీ సెక్రటరీ కొమ్మవరపు సంధ్య, వార్డ్ హెల్త్ సెక్రటరీ భారతీదేవి ఆశా కార్యకర్త ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# సక్రమంగా ఎఆర్ టి(ART) మందులు వాడితే పూర్తి ఆరోగ్యంతో జీవించవచ్చు

## – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంతన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కె.నీలకంఠరెడ్డి ఐఏఎస్




**పెదకాకాని మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అగతవరప్పాడు గ్రామంలో శుక్రవారం హేపన్ స్వచ్ఛంద సంస్థ వారు నూతనంగా నిర్మించిన షార్ట్ స్టే హోమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నీలకంఠరెడ్డి మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి హెచ్ఐవి ఏఆర్ టి(ART) చికిత్సల కోసం వచ్చే రోగులు ఒకటి రెండు రోజులు గుంటూరులో ఉండవలసి వచ్చినప్పుడు ఉండటానికి సౌకర్యవంతంగా ఇటువంటి సెంటర్ ప్రారంభించడం హర్ష నియమన్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ తాడిబోయిన శ్రీనివాసును అభినందించారు. ఒకప్పటితో పోల్చుకుంటే హెచ్ఐవి కేసులు తగ్గుముఖం పట్టాయని, హెచ్ఐవి నియంత్రణలో ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు కీలకపాత్ర పోషిస్తున్నాయి అన్నారు. అయినప్పటికీ హెచ్ఐవి ని మరింత సమర్థవంతంగా కట్టడి చేయాలన్నారు. హెచ్ఐవి తో జీవిస్తున్న గర్భవతులు సక్రమంగా మందులు వాడితే పుట్టబోవు బిడ్డకు రాకుండా కాపాడవచ్చునన్నారు. ఒకప్పుడు సమాజంలో హెచ్ఐవి పై తీవ్ర వివక్షత ఉండేదని కాని నేడు వారి పరిరక్షణ కోసం తెచ్చిన చట్టాలు వారి హక్కులను రక్షిస్తున్నాయన్నారు. వ్యాధిగ్రస్తులు వైద్య,ఆరోగ్య,సామాజికపరంగా వివక్షను ఎదుర్కొంటే ఏ ఆర్ టి సెంటర్లో అంబుడ్స్ మన్ ఫారంను నింపితే జిల్లా వైద్యశాఖ అధికారి సమక్షంలో విచారణ జరిపి వారికి జరిగిన అసౌకర్యాలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం హెచ్ఐవి తో జీవిస్తున్న చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. హేపన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ హెచ్ఐవి తో జీవించే వారి హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తానన్నారు. ప్రతి నెల హెచ్ఐవి జీవించే చిన్నారులకు పౌష్టికాహారం అందజేయడంతో పాటు పాజిటివ్ వివాహాలు జరిపి హెచ్ఐవి రహిత సమాజాన్ని నెలకొల్పుతామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ సంధ్యావళి, ఏపీ శాక్స్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కామేశ్వర ప్రసాద్, వరల్డ్ విజన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మేరీ జోన్స్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ అమ్మాజీ, సిపిఎంలు లంకపల్లి మధుసూదనరావు, శ్యామ్ సీన్, సిపిఐ మల్లేశ్వరరావు, డిఐసి వీరాస్వామి, పిఎం కె.విజయలక్ష్మి, తాళ్ళ శ్రీనివాసరావు, పలు స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న : ధూళిపాళ్ల

**పొన్నూరు మేజర్ న్యూస్ :** అనారోగ్య కారణంగా మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి (ఎక్స్ గ్రేషియా) ద్వారా 4 చెక్కులు రూ.6,00,000 /- మొత్తాన్ని చేబ్రోలు మండలంలోని లబ్ధిదారులకు పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అందజేశారు. లబ్ధిదారుల వివరములు చేబ్రోలు కే.ఇవాంజలి (డెత్) జ/శీ జాన్ సుందర్ సింగ్ కు రూ.1,50,000/- యం.పాములయ్య (డెత్) జ/శీ నాగలక్ష్మి రూ.1,50,000/- వి.వెంకటరమణ కు రూ.1,50,000/- నారాకోడూరు గ్రామానికి చెందిన డి.నాగరాజు (డెత్) జ/శీ సుజాత రూ.1,50,000/- ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రికు, పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర



కుమారు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండలంలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబటి ని కలిసిన దాచేపల్లి వైసీపీ నాయకులు



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైలుకి వెళ్లి రెండు రోజుల క్రితం బెయిల్ పై విడుదలైన మాజీ మంత్రి, గుంటూరు జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు ను శుక్రవారం పల్నాడు జిల్లా దాచేపల్లి మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి నాయకులు చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, ఈసారి కూటమి నాయకులకు తగిన రీతిలో బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్సీ టిజివి కృష్ణారెడ్డి అన్నారు. రాజకీయాల్లో సీనియర్ నాయకులైన అంబటి రాంబాబు కూటమి ప్రభుత్వం చేస్తున్న చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ప్రశ్నిస్తున్నారనే ఆయనపై అక్రమ కేసులు బనాయించి జైలు కు పంపారని దాచేపల్లి మున్సిపల్ ఛైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెడితే మా నాయకులు, కార్యకర్తలు అంతే కసిగా పనిచేస్తారని వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా అంబటి రాంబాబు స్పష్టం చేశారు. అంబటి కలిసిన వారిలో ఎంపిపి కందుల జాన్, పార్టీ సీనియర్ నాయకులు కోట కృష్ణ, షేక్ జాకీర్ హుస్సేన్, తిరుపతి రెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షుడు జక్కా అశోక్, మాజీ ఎంపీటీసీ ఐలాపురం నరసింహారావు, యల్లయ్య తదితరులున్నారు.

# అథ్లెటిక్ ఫెస్ట్ పోటీలలో వాగ్దేవి డిగ్రీ కాలేజీ విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఈ నెల 05-02-2026 (గురువారం) నుండి 06-02-2026 (శుక్రవారం) విజ్ఞాన్ విశ్వవిద్యా లయం, జాగర్లమూడి ఆధ్వర్యంలో జరిగిన అథ్లెటిక్ ఫెస్ట్ పోటీలలో కె. ప్రవీణ్ కుమార్ 100 మీటర్లు, ఎ.శబరీష్ 800 మీటర్లు పరుగు పోటీలలో గెలుపొంది, మొదటి స్థానాలు సాధించారు. 15-02-2026 (ఆదివారం) విట్ ఏపీ అమరావతి ఆధ్వర్యంలో జరిగిన అథ్లెటిక్ ఫెస్ట్ పోటీలలో కె. ప్రవీణ్ కుమార్ 100 మీటర్లు, 400 మీటర్లలో పరుగు పోటీలలో గెలుపొంది, మొదటి స్థానాలు సాధించి, 2 గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. ఈ పోటీలలో వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని, ఇది మా కాలేజీకి ఎంతో గర్వకారణమని, కళాశాలకు ఈ ఘనత తెచ్చిన విద్యార్థులను కళాశాల సెక్రెటరీ & కరెస్పాండంట్ రాయల శ్రీనివాసరావు అభినందించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థు లను కళాశాల ఛైర్మన్ కట్టా రామకోటేశ్వరరావు, కళాశాల డైరెక్టర్స్ ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వర రావు, సూదా సురేష్ బాబు,




పాశం కృష్ణారావు, ఇస్సేపల్లి క్రిష్ణకిషోర్, ఫిజికల్ డైరెక్టర్ డా. రాజా మెర్సిన్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

# ఉద్రిక్తలకు దారి తీసిన ధర్నా



**తాడేపల్లి మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం శు క్రవారం తాడేపల్లి ల చేపట్టిన ధర్నా ఉద్రిక్త లకు దారి తీసినది. రాష్ట్రంలోని నలుమూలల నుండి వచ్చిన రజక వృత్తిదారులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని రజక కార్పొరేషన్ కు 1000 కోట్ల రూపాయలు కేటాయించాలని చెరువులు దోబీ ఘాట్లపై రజకులకు పూర్తిగా ఉండాలని నినాదాలు చేశారు. అక్కడ నుండి ముఖ్యమంత్రిని కలవాలని ముందుకు కదిలారు. అనుమతి లేదని పోలీసులు వారిని నివారించారు. ఈ క్రమంలో పోలీసులకు రజక సంఘ నాయకులకు మధ్య వాగ్వివాదం తోపులాట జరిగినది. పోలీసులు వారిని జీపులో ఎక్కించి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి సొంత పూచికత్తుపై విడుదల చేశారు. శాంతియుత ర్యాలీని పోలీసులు ఎదుర్కోవటం పట్ల రజక సంఘం నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక సంఘ అధ్యక్షులు గురు శేఖర ఉపాధ్యక్షులు వి వెంకటేశ్వరరావు కార్యదర్శి మందూరు భాస్కరయ్య సిహెచ్ వెంకటరెడ్డి ఆర్ వెంకయ్య ఎల్ నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సి సి రోడ్ల కు భూమి పూజ

**మాచర్ల మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ హయంలో మాచర్ల నియోజకవర్గ పరిధిలో అవధుల్లేని అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శ్రమిస్తున్నారని టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక 27వ వార్డులోని రెహ్మానియా మసీదు వీధిలో రూ. 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. ముందుగా ముస్లీం సోదరులతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక మున్సిపాలిటీ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారని వివరించారు. మౌలిక వసతుల కల్పనకు గతంలో ఎన్నడూలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాచర్లకు పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నారని వెల్లడించారు. కుప్పంతో సమానంగా నియోజకవర్గానికి నిధులు కేటాయించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ముస్లీ పెద్దలు పాల్గొన్నారు.



# ఈ నెల 25న మెగా జాబ్ మేళా..!

**మాచర్ల మేజర్ న్యూస్ :** డిపార్టెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి సౌజన్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎస్.కే.బి.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం ఈ నెల 25 న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజి రావు, ఎస్.కే.బి.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస రావు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్.కే.బి.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించే ఈ జాబ్ మేళాను నియోజకవర్గ పరిసర ప్రాంత యువతీ, యువకులందరూ పాల్గొని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు 10 కంపెనీలు పాల్గొంటున్నాయని, విద్యార్హతను బట్టి జీతం ఉంటుందని చెప్పారు. ఔత్సాహిక యువతీ, యువకులు మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు 78427 47682, 94921 58153 లకు సంప్రదించాలని కోరారు.

# యోగి వేమన పద్యాలు ప్రతి ఒక్కరు పఠనం చేయాలి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామములో యోగి వేమన 48వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరుకుల పరుగులతో నేటి సమాజం ముందుకెళ్తుందని, ఆధ్యాత్మిక చింతనతో ప్రతి మనిషి చైతన్యం అయ్యే విధంగా యోగి వేమన పద్యాలు పఠనం చేసినట్లయితే చింతన తోటి ప్రతి ఒక్కరూ ఆచరణతో కలిసిమెలిసి ఉండినట్లయితే యోగి వేమన ఆశయాలను ప్రజల్లోకి దోహదపడుతాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువులు గుత్తికొండ కవీశ్వర స్వామి, కొల్లి బ్రహ్మారెడ్డి,జంగవరపు కోటిరెడ్డి, సీతమ్మ, మహాలక్ష్మి, కొల్లి కోటిరెడ్డి, బలుసుపాడు ముసలయ్య, ఆతుకూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## మాజీ మంత్రి అంబటిని కలిసిన డాక్టర్ గజ్జల



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి అంబటి రాంబాబు ను కూటమి ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యల్లో జైలుకు వెళ్లి,బెయిల్ పై రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి విడుదయ్యారు. ఈ సందర్భంగా గుంటూరు సిద్ధార్థ నగర్ లోని వారి నివాసంలో సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి తండ్రి డాక్టర్ గజ్జల బ్రహ్మ రెడ్డి కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.


## శ్రీ వికాస్ జూనియర్ కాలేజీ లో సరస్వతీ పూజ



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** ఈ నెల 23 వ తేదీ నుండి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లోని శ్రీ వికాస్ జూనియర్ కళాశాల లో సరస్వతీ పూజ నిర్వహించారు. పరీక్షలకు హాజరవుతు న్న విద్యార్థి, విద్యార్థినులకు ఆ సరస్వతీ కటాక్షం ఉండాలని, పిల్లలందరూ మంచిగా పరీక్షలు రాయాలని ఆ సరస్వతీ దేవి ని కోరుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అంబటి శ్రీనివాసరావు తెలిపారు.కళాశాల స్థాపించిన 30 ఏళ్ల నుండి పరీక్షలకు ముందు సరస్వతీ పూజ నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఆమ్మవారి కరుణా, కటాక్షాలతో ప్రతి సంవత్సరం కళాశాల కు మంచి ర్యాంకులు లభించాయని ప్రిన్సిపాల్ అంబటి తెలిపారు.పూజ కార్యక్రమం లో విధ్యార్థినీలు పాల్గోనగా, కళాశాల అధ్యాపకులు మూర్తి పూజ కార్యక్రమం నిర్వహించారు.

## అన్న క్యాంటీన్లలో లోపాలు గుర్తిస్తే ట్రస్ట్ దృష్టికి తీసుకురండి


- ఏపి అన్న క్యాంటీన్ చారిటబుల్ ట్రస్ట్ సిఈఓ వంశీధర్ పోతుల



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్ల ద్వారా జరుగుతున్న ఆహార సరఫరాని కమిటీ సభ్యులు పర్యవేక్షణ చేయాలని, ఎక్కడైనా లోపాలు గుర్తిస్తే ట్రస్ట్ దృష్టికి తీసుకురావాలని ఏపి అన్న క్యాంటీన్ చారిటబుల్ ట్రస్ట్ సిఈఓ వంశీధర్ పోతుల కోరారు. నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశాల మేరకు గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్ల నిర్వహణపై ఏర్పాటు చేసిన కమిటీలతో శుక్రవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో క్యాంటీన్ ఛారిటబుల్ ట్రస్ట్ సిఈఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాంటీన్ల సిఈఓ మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.5కే రుచికరమైన ఆహారాన్ని పేదలకు అందించాలనే బృహత్ లక్ష్యంతో ముఖ్యమంత్రి అన్న క్యాంటీన్లను ప్రారంభించారని, కమిటి సభ్యులు క్యాంటీన్లను ఆహార సరఫరా సమయంలో పరిశీలించాలన్నారు. మౌళిక వసతుల్లో లోపాలు ఉంటే స్థానిక అధికారులకు, ఆహారంలో సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే క్యాంటీన్లను ప్రభుత్వం ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్నందున, నగరంలో ఎవరైనా పుట్టిన రోజు లేదా ప్రత్యేక రోజుల్లో క్యాంటీన్లకు ఆహారంకు అయ్యే ఖర్చులు ఇచ్చేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం కమిటి సభ్యులు దాతల పేర్లు క్యాంటీన్ లో బోర్డ్ ఏర్పాటు చేసి అందులో డిస్ప్లే చేస్తే ఎక్కువ మంది ముందుకు వచ్చే అవకాశం ఉందని పలు సూచనలు చేశారు. సమావేశంలో జిఎంసి అన్న క్యాంటీన్ ల నోడల్ అధికారి, ఉపా సెల్ పిఓ సింహాచలం, క్యాంటీన్ల కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# వెంకన్న ఆగ్రహానికి గురికాక తప్పదు

- జగన్ కు, వైసీపీ సభ్యులకు మంత్రి సవిత హెచ్చరిక



**అమరావతి మేజర్ న్యూస్ :** హిందువుల మనోభావాలు దెబ్బతినేలా శాసనమండలిలో వైసీపీ సభ్యులు వ్యవహరించిన తీరుపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంకన్న ఫొటోలను సభలో విచ్చలవిడిగా పడేసి అపచారానికి పాల్పడ్డారని, ఆ కలియుగ దైవం ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. తక్షణమే హిందువులకు, ప్రజలకు జగన్, వైసీపీ సభ్యులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీ ఆవరణలో తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. శాసనమండలిలో వైసీపీ సభ్యులు వ్యవహరించిన తీరు గర్హనీయమన్నారు. కలియుగ దైవం వెంకన్న స్వామి ఫొటోలతో రాజకీయం చేయడం క్షమించరాని నేరమన్నారు. తెలుగు జాతి ఇలవేల్పు వెంకటేశ్వర స్వామి ఫొటోలతో ఉన్న ప్లకార్డులను మండలిలో ఇష్టారాజ్యంగా పడేసి మహా అపచారానికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్ రెడ్డి సూచన మేరకే తమ రాజకీయాల కోసం శాసన మండలిలో వెంకన్న స్వామి ఫొటోలను వైసీపీ సభ్యులు వాడుకున్నారని మండిపడ్డారు. వారంతా హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారని, తక్షణమే హిందూ సమాజానికి జగన్, వైసీపీ ఎమ్మెల్సీలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వెంకన్న ఆగ్రహానికి జగన్ , వైసీపీ సభ్యులు గురికాక తప్పదని మంత్రి సవిత హెచ్చరించారు.

### నీచానికి దిగజారిన వైసీపీ

మహిళలన్నా గౌవరం లేదని, ప్రజల పట్ల బాధ్యతలేదని వైసీపీ సభ్యులపై మంత్రి సవిత మండిపడ్డారు. చివరికి దైవం పట్ల పాపభీతి కూడా లేదన్నారు. ఎంతో పవిత్రమైన తిరుపతి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసి పాపం మూటకట్టుకున్నారని, ఇదే విషయం సీబీఐ వేసిన సిట్ సైతం స్పష్టం చేసిందని తెలిపారు. ఈ అంశం నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి, సభలో చర్చలకు ఆటంకం కలిగించడానికి బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి వైసీపీ సభ్యులు రచ్చ చేస్తున్నారన్నారు. ప్రజా సమస్యలతో పాటు తిరుపతి లడ్డూ అంశంపైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించినా వైసీపీ సభ్యులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా, తమ తప్పులు బయటపడకుండా వైసీపీ సభ్యులు ఎంతటి నీచానికైనా దిగజారిపోతున్నారని, సభను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారం బయటకు రావడంతో జగన్, వైసీపీ సభ్యులు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని, ప్రజలను వారిని పట్టించుకోవడం మానేశారని అన్నారు. 33 ఏళ్ల నుంచి హెరిటేజ్ ప్రజల నమ్మకాన్ని గెలుచుకుని వ్యాపార ప్రస్థానాన్ని ముందుకు సాగిస్తోందన్నారు. హెరిటేజ్ కు, టీటీడీకి ఎటువంటి సంబంధమూ లేదని మంత్రి సవిత తేల్చిచెప్పారు.

# బర్డ్ ఫ్లూ ఎవరికీ సోకలేదు

- అనుమానిత నమూనాల పరీక్షల రిపోర్టులు నెగిటివ్
- కలెక్టర్ల ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షణ
- కేంద్ర బృందం పర్యటన
- రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడి

**చిత్తూరు మేజర్ న్యూస్ :** చిత్తూరు, అన్నమయ్య, ఇతర జిల్లాల్లో ఎక్కడా కూడా మనుషులకు బర్డ్ ఫ్లూ వచ్చిన దాఖలాలు లేవని రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడించారు. చిత్తూరు జిల్లాలో ఓ యువకుడికి ఏవియన్ ఇన్ఫ్లూంజా (బర్డ్ ఫ్లూ ) సోకినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని స్పష్టంచేశారు. సదరు వ్యక్తి నుంచి సేకరించిన నమూనాను వైరాలజీ ల్యాబ్లో పరీక్షించగా నెగిటివ్ అని రిపోర్టు వచ్చిందని తెలిపారు. దీనిపై ఎవరూ ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

### కుటుంబ సభ్యుల నుంచి ఆరోగ్య వివరాల సేకరణ

చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో కోళ్లకు వచ్చిన బర్డ్ ఫ్లూ మనుషుల వరకు రాకుండా ఉండేందుకు వైద్య ఆరోగ్య శాఖ అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లోని కోళ్ల ఫారాల్లో పనిచేసే వారికి 'ఓసెల్టామివర్' మాత్రలను అందచేసినట్లు తెలిపారు అంతేకాకుండా ఎన్. 95 మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. లోతైన సర్వైలెన్సో భాగంగా క్షేత్రస్థాయిలోని పరిస్థితుల గురించి తెలుసుకునేందుకు సదరు ప్రభావిత గ్రామాల్లోని కుటుంబ సభ్యుల నుంచి వైద్య సిబ్బంది ఆరోగ్య వివరాలు సేకరించినట్లు వెల్లడించారు.

### ప్రభుత్వాల శాఖల పరస్పర సమన్వయం

ఈ క్రమంలో అనుమానిత లక్షణాలు కలిగిన వారి నుంచి సేకరించిన నమూనాలను తిరుపతిలోని స్విమ్స్ ల్యాబ్లో పరీక్ష చేయించగా ఇప్పటివరకు వచ్చిన 54 రిపోర్టులూ నెగిటివ్ ఉన్నాయని తెలిపారు. ముందు జాగ్రత్తగా చిత్తూరు, మదనపల్లె పట్టణాల్లోని ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా పడకలు సిద్ధం చేశామని తెలిపారు ఏవియన్ ఇన్ఫ్లూంజా అనేది పక్షులకు సంబందించినదని, నిర్దిష్ట ప్రమాణాలు పాటించి సరైన రీతిలో వండిన కోడి మాసం, గుడ్లు వినియోగం సురక్షితమేనని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు వర్చువల్ విధానంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షలు జరుపుతూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సర్వైలెన్స్ పటిష్టతపై సలహాలు, సూచనలు ఇస్తున్నారు. అంతేకాకుండా సదరు జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో రెవెన్యూ, పంచాయతీ, వైద్య, ఆరోగ్య శాఖ, పోలీసు, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలోని పరిస్థితులను గమనిస్తున్నారని తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర బృందం జిల్లాల్లో పర్యటిస్తుందని పర్యటిస్తోశీదని వీరపాండియన్ వివరించారు.

# ఏపీలో క్రైమ్ రేటు 6 శాతం తగ్గింది

- సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు
- గత ప్రభుత్వంలో మహిళలు బయటకు రావడానికి భయపడేవాళ్లు
- కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది
- తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు. గీత దాటితే కటకటాలే



**అమరావతి మేజర్ న్యూస్ :** ఏపీలో వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే కూటమి నాయకత్వంలో క్రైమ్ రేటు 6 శాతం తగ్గిందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. హోంశాఖ బడ్జెట్ డిమాండ్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె మాట్లాడారు. సైబర్ నేరాల నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వైసీపీ కార్యకర్తలు రప్పా రప్పా అంటూ రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోబోమని మంత్రి అనిత హెచ్చరించారు. రాష్ట్రాభివృద్ధికి లా అండ్ ఆర్డర్ చాలా ముఖ్యమని, అది లేకనే గత ప్రభుత్వంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో లా అండ్ ఆర్డర్ చక్కగా పనిచేయడం వల్లే క్రైమ్ రేట్ తగ్గిందన్నారు. అందుకే దేశంలోనే ఎక్కువ పెట్టుబడులు సాధించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో మహిళలు బయటకు రావడానికి కూడా భయపడేవాళ్లు అని, చట్టబద్ధత లేని దిశా యాప్ పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పాలనలో కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు కట్టుబడి ఉందన్నారు. శక్తి యాప్, శక్తి టీమ్స్ తో మహిళా రక్షణకు కృషి చేస్తున్నామని చెప్పారు. అందుకే రాష్ట్రంలో మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గాయని స్పష్టం చేసారు.తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని, గీత దాటితే కటకటాలే అని హెచ్చరించారు.సైబర్ క్రైమ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలకు వివిధ కార్యక్రమాలు ద్వారా అవగాహన కల్పిస్తున్నాం అన్నారు.

- హోం మంత్రి అనిత

# నేడు పల్నాడు జిల్లాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన

- వినుకొండ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో పాల్గొనున్న సీఎం
- భద్రత బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పల్నాడు జిల్లాలోని వినుకొండ పట్టణమునకు నేడు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి విచ్చేయుచున్న సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు శుక్రవారం హెలిపాడ్ గ్రౌండ్ ను, సి హెచ్ సి నందు స్వచ్ఛ ఆంధ్ర జరుగు ప్రదేశమును, మీటింగ్, పార్కింగ్ ప్రాంతా లను సందర్శించి ట్రైల్ రన్ నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బందోబస్తుకు సంబంధించి పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి బ్రీఫింగ్ ఇచ్చి పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలకు తావు లేకుండా అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం పర్యటన నిమిత్తం పూర్తిస్థాయిలో బందో బస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపా రు. బందోబస్తు నిర్వహణ లో సాంకేతిక పరిజ్ఞా నాన్ని ఉపయోగించుకొని డ్రోన్లు మరియు కెమెరాల సహాయం తో నిర్వహించనున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా బందోబస్తు నిర్వహించాలని పోలీసు అధికారుల కు,సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడ్మిన్ ఎస్పీ జె.వి.సంతోష్,ఏ.ఆర్ అదనపు ఎస్పీ సత్తి రాజు , గురజాల డిఎస్పి జగదీష్ , ఎస్బి సిఐ - 1 బి. సురేష్ బాబు, ఇతర డీఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర ను విజయవంతం చేయాలి


- జీరో లిటర్ గవర్నెన్స్ థీమ్ తో కార్యక్రమాలను నిర్వహించాలి




**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** జిల్లాలో శనివారం స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. ఈ మేరకు శుక్రవారం సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. "జీరో లిటర్ గవర్నెన్స్" థీమ్ తో కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో మున్సిపల్ , పంచాయతీ ఇతర శాఖలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. రాష్ట్రంలో శుభ్రతను ప్రోత్సహించేందుకు "జీరో లిటర్ గవర్నెన్స్" థీమ్ తో పూర్తిగా చెత్త లేని పరిసరాలను సాధించే లక్ష్యంతో రూపొందించారన్నారు. జీరో లిటర్ గవర్నెన్స్ అంటే రోజువారీగా వ్యర్థాల రహిత జీవన విధానం, సమాజంలో చెత్త నిర్మూలన, నిర్వహణ ద్వారా పరిసరాలను శుభ్రంగా మార్చవచ్చు అన్నారు. జిల్లాలో స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర జీరో లిటర్ గవర్నెన్స్ భాగంగా అన్ని మున్సిపాలిటీలోనూ , మండలాల్లో గ్రామ వార్డు స్థాయిలో పరిశుభ్రమైన వార్డు, గ్రామంపై అవగాహన కార్యక్రమాలు అన్ని శాఖల అధికారులు నిర్వహించాలన్నారు. విద్యాసంస్థల్లోనూ, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛంద్రా - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛతా కార్యక్రమాలను నిరంతరం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దీనికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతిస్తుందని చెప్పారు. పరిశుభ్రమైన సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని చెప్పారు. పరిశుభ్ర పరిసరాల వలన ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని పేర్కొన్నారు. గాంధీజీ కలలు కన్నా పరిశుభ్రమైన వాతావరణం నెలకొనాలని పేర్కొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభ

## - పల్నాడు జిల్లా యువజన అధ్యక్షుడిగా జక్కుల కృష్ణ యాదవ్





**మాచవరం మేజర్ న్యూస్ :** విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింకా నారాయణరావు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జక్కుల కృష్ణ యాదవ్‌ను పల్నాడు జిల్లా యువజన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహాసభ మాజీ ఉపాధ్యక్షులు వెంకట సత్యనారాయణ యాదవ్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పెద్ద బోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర యూత్ విభాగం అధ్యక్షుడు ఆలా అనంతరామయ్య యాదవ్, యూత్ జనరల్ సెక్రెటరీ దుర్గని సూర్యనారాయణ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జక్కుల కృష్ణ యాదవ్ మాట్లాడుతూ...యాదవ సామాజిక వర్గ ఐక్యతకు, సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. పల్నాడు లోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి, గ్రామ స్థాయి నుండి బలమైన సంఘ నిర్మాణాన్ని చేపడతామని తెలిపారు. పేద, మధ్యతరగతి యాదవ విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ అందించి, వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. యాదవ జాతి సంక్షేమం కోసం 'యాదవ భవన్' నిర్మాణం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 'యాదవ హాస్టల్' ఏర్పాటుకు ప్రభుత్వంలోని యాదవ ప్రజా ప్రతినిధుల ద్వారా కృషి చేస్తామని పేర్కొన్నారు. యాదవులకు ఎక్కడ, ఏ సమస్య ఎదురైనా సంఘం తరపున ముందుండి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. పట్టభద్రుడైన జక్కుల కృష్ణ యాదవ్ నియామకం పట్ల యాదవ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. విద్యావంతుడైన యువ నాయకత్వంలో మహాసభ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**సంఘ నాయకులకు కృతజ్ఞతలు:- కృష్ణ యాదవ్**

పలనాడు జిల్లా, మాచవరం మండలం, రేగులగడ్డ గ్రామ పంచాయతీ కి చెందిన జక్కుల కృష్ణ యాదవ్ ని, అఖిల భారత యాదవ మహాసభ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు చింకా నారాయణరావు యాదవ్ నియమించడం జరిగినది. జక్కుల కృష్ణ యాదవ్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో అఖిల భారత యాదవ మహాసభ పల్నాడు జిల్లా యువజన అధ్యక్షుడిగా తనను నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు చింకా నారాయణ రావు యాదవ్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ కి, యువజన విభాగ అధ్యక్షులు అలా అనంతరామయ్య యాదవ్ కి, పల్నాడు జిల్లా అధ్యక్షుడు బొంబోతుల శ్రీనివాస్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ మహాసభ ఉన్నతి కోసం, జాతి అభివృద్ధి, హక్కుల, అధికారం కోసం, సమస్త జీవన రంగాలన్నింటిలో యాదవ జాతి ఉన్నతమైన స్థానం కోసం, అఖిల భారత యాదవ మహాసభ సంఘ నిర్మాణం కోసం మనసా వాచా కర్మేనా త్రికరణ శుద్ధిగా తుది శ్వాస వరకు బాధ్యతగా నా వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని ఆత్మసాక్షిగా ప్రతిజ్ఞ చేశారు.

## చైతన్య కళా స్రవంతి ఆధ్వర్యంలో పాటలు పోటీ

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** చైతన్య కళా స్రవంతి ఆధ్వర్యంలో 47 వ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం పట్టణంలోని సరస్వతీ శిశు మందిరంలో ప్రారంభం అవుతుందని సంస్థ బాధ్యులు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయి తెలుగు సినిమా పాటల పోటీలు ట్రాక్ ఆధారంగా నిర్వహించనున్నారు. ఈ పోటీలలో పాల్గొన్న విజేతలకు మొదటి బహుమతిగా రూ. 5 వే లు నగదు షీల్డ్, రెండో బహుమతిగా రూ. 3 వేలు నగదు, షీల్డ్, మూడవ బహుమతిగా రూ. 2 వేలు, షీల్డ్ ఇవ్వనున్నట్టు తెలిపారు. అదేవిధంగా పదిమందికి ప్రత్యేక బహుమతిగా ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు నగదును ఇవ్వనున్నట్లు వారు వివరించారు. పూర్తి వివరాలకు సంస్థ కార్యదర్శి గుండవరపు అమర్నాథ్ సెల్ నెంబర్ 93901 32978 కి సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా 2026 చైతన్య కళా స్రవంతి విశిష్ట సేవా పురస్కార గ్రహీతలు ఏ. శ్యాంబాబు సబ్ ట్రెజరీ ఆఫీసర్, మంగళగిరి.ఎన్. శ్రీనివాసరావు గ్రేడ్ -2 ప్రధానోపాధ్యాయులు, అనిగండ్లపాడు. అంగిరేకుల వెంకట ప్రసాదుబాబు, స్కూల్ అసిస్టెంట్, బయాలజీ, జి.ప.ఉ.ప బుర్రిపాలెం. గుడిపూడి సత్యనారాయణ,స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్, జి.ప.ఉ.ప మందడం. వనిమిరెడ్డి విజయకుమార్,స్కూల్ అసిస్టెంట్ హిందీ, జి.ప.ఉ.ప రాయపూడి. కుందా శ్రీరామ శేషవెంకట శాస్త్రి ప్రధానోపాధ్యాయులు, ఎం.పి.పి. స్కూల్, బుట్టాయగూడెం.ఆలేటి భూషణం, మల్టీపర్పస్ హెల్త్ సూపర్వైజర్, పిడుగురాళ్ళ. బెల్లంకొండ నాగసాయి ప్రసాద్, జోనల్ చైర్మన్ రోటరీ క్లబ్, సత్తెనపల్లి. పుల్లగూర దిబ్బయ్య మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల , రాయపూడి. నంబూరి సుజాత కుమారి, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు, నంబూరు లను ఘనంగా సత్కరించి పురస్కారం అందజేయనున్నట్లు చైతన్య కళా స్రవంతి సంస్థ అధ్యక్షులు లైన్ కమతం శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అనుమోల మహేశ్వర రావు, ట్రెజరర్ సుభాని లు తెలిపారు.

# డంపింగ్ యార్డ్ ను సందర్శించిన మున్సిపల్ కమిషనర్



**పొన్నూరు, మేజర్ న్యూస్:** పొన్నూరు పట్టణంలోని శుక్రవారం కంపోస్ట్ యార్డ్‌ను పొన్నూరు మున్సిపల్ కమిషనర్ యం.రమేష్ బాబు సందర్శించారు. యార్డ్‌లో జరుగుతున్న వివిధ వ్యర్థాల నిర్వహణ పనులను ఆయన నిశితంగా గమనించారు. వర్మి కంపోస్టింగ్ సేంద్రియ వ్యర్థాల నుండి ఎరువు తయారీ ప్రక్రియను పరిశీలించరు నాణ్యమైన వర్మి కంపోస్ట్ తయారు చేయడంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని సూచించారు.

ఎం.ఆర్.ఎఫ్ ఎం.ఆర్.ఎఫ్ సెంటర్‌లో పొడి వ్యర్థాల వర్గీకరణ జరుగుతున్న తీరును గమనించారు . ప్లాస్టిక్, గాజు, ఇతర పునర్వినియోగ వస్తువులను పక్కాగా వేరు చేయాలని సూచించారు. విండ్రో పనితీరు: విండ్రో పద్ధతిలో వ్యర్థాల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని, దుర్వాసన రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ పి.పోతురాజు ,మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116